క్లుప్తంగా

చెరువుల పండుగ విజయవంతం చేయాలి

ఎర్రుపాలెం: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 8న నిర్వహించనున్న చెరువుల పండుగను విజయవంతం చేయాలని ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాయంలో ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారులు, రైతులు, మహిళలు ,అన్ని వర్గాల ప్రజలు చెరువు కట్టకు చేరుకుని ముగ్గులు, తోరణాలతో అలంకరించాలని సూచించారు. కట్ట మైసమ్మ పూజ, చెరువు నీటికి పూజలు చేయాలన్నారు. అధికారులు, ప్రజలు సమిష్టిగా సహపంక్తి భోజనాలను చేయాలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ తండాలో సంపూర్ణ సురక్ష ర్యాలీ



సంపూర్ణ సురక్ష ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కారేపల్లి: మండలంలోని భాగ్యనగర్‌తండా గ్రామంలో సంపూర్ణ సురక్ష ర్యాలీని జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సంపూర్ణ సురక్ష హెచ్ఐవీ ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, బన్సీలాల్, సీఎఫ్ఐ అరుణ, ఐడీఆర్‌పీ శివయ్య, చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం సూపర్‌వైజర్ మధుబాబు, లింగ్ వర్కర్ ఆదెర్ల శంకర్‌రావు, ఎఎన్ఎం సుశీల, అంగన్‌వాడీ టీచర్స్ సరిత, హైమావతి, పద్మ, కౌసల్య, సుజాత, సరోజ, ఆశా వర్కర్స్ క్రిష్ణమ్మ, గమిలి, దేవి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చింతకాని/కల్లూరురూరల్: మండలాల్లోని ఉన్నటువంటి వెనుకబడిన వర్గాలకు చెందిన అన్ని కుల, చేతి వృత్తుల వారు రూ.లక్ష ఆర్థిక సాయం పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓలు రవికుమార్, శ్రీనివాసరావు, తహసీల్దార్ మంగీలాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2023 నాటికి 18 ఏళ్లు నిండి 55 ఏళ్ల వయసు లోపు వారు ఈ నెల 20వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఫోటో, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను దరఖాస్తుతో పాటు కలిపి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. కులవృత్తి, చేతివృత్తులకు సంబంధించిన పనిముట్లు, ముడిసరుకు కొనుగోలుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు..

కొణిజర్ల: మండలంలోని అమ్మపాలెం పంచాయతీ పరిధిలో గల ముస్లిం మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు దరకాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ ఆర్ సైదులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్ పద్దతిలో నియమించే పోస్టుకు అర్హతలు కల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ లోగా దరకాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 73311 70861 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

కల్లూరులో అధ్యాపకుల విస్తృత ప్రచారం



ప్రచారం నిరహిస్తున్న ఉపాధ్యాయులు

కల్లూరు రూరల్: కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం అధ్యాపకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల నివాసాలకు వెళ్లి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ.5,000లు స్కాలర్‌షిప్‌గా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అతహర్‌అలీ, శ్రీనివాసరావు, వీరభద్రం, జ్యోతి, పుల్లారావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రుద్రాక్షపల్లిలో బడిబాట

సత్తుపల్లిరూరల్: మండలంలోని రుద్రాక్షపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కోపల్లి రత్తయ్య, ఉపాధ్యాయులు బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తున్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బడిబాట కార్యక్రమంలో ఇప్పటి వరకు 20 అడ్మిషన్లు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, విజయలక్ష్మి, సంధ్య, రమేష్‌బాబు, రజిని, దేవి పాల్గొన్నారు.

వానాకాలం సాగుకు సన్నద్ధం

- ఊసేలేని పంట రుణాలు
- విత్తనాలు, ఎరువులపై రైతుల ఆందోళన
- సాగు కష్టాలను తీర్చాలని రైతుల వినతి



దుక్కి దున్నుతున్న రైతు

యాసంగి పంటలు పూర్తి కావడం.. మృగశిర కార్తె రావడంతో రైతులు వానాకాలం పంటకు సన్నద్ధమవుతున్నారు. దుక్కులు దున్నడం, నార్లు పోయడం, తదితర పనులను చేస్తున్నారు. ఈ క్రమంలో మండలానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలను అధికారులు ఇప్పటికే సిద్ధంగా ఉంచగా, వాటిని కొనుగోలు చేస్తూ తీసుకెళ్తున్నారు.

చింతకాని: రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలకు అనుకూల పరిస్థితులు ఉన్నట్లు వాతావరణ నిపుణులు చెబుతుండటంతో కోటి ఆశలతో రైతులు వానాకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల వర్షాలు కురవటంతో ముందస్తుగా వానాకాలం పంటల సాగుకు రైతులు దుక్కులను సిద్ధం చేసుకుంటున్నారు. గత ఏడాది రైతులు పత్తి పంటను అధికంగా సాగు చేయగా వాతావరణ పరిస్థితులు, తెగుళ్ల ఉధృతితో పత్తి పంట దిగుబడులు పూర్తిగా తగ్గి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అలాగే మొక్కజొన్న, పెసర, మిర్చి పంటలను కూడా రైతులు అధికంగా సాగుచేశారు. యాసంగిలో సాగుచేసిన మొక్కజొన్న పంట వర్షాలకు దెబ్బతిని పెట్టుబడి ఖర్చులు అధికమై ఆశించిన దిగుబడులు రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. పెసర పంట సాగు అనుకూలంగా ఉన్నప్పటికీ పెసరకు మద్దతు ధర లేక పోవటంతో పెసర పంటపై కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయింది. గత ఏడాది వానాకాలం సీజన్‌లో పత్తి 22,207, మొక్కజొన్న 204, వరి 5,934, పెసర 2,697, మినుము 42, మిరప 1,769 ఎకరాల్లో రైతులు పంటలను సాగుచేశారు.

మండలంలో ప్రధాన సాగు వివరాలు..

మండలంలోని రైతులు ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, వరి, మిరప, పెసర పంటలను సాగు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నియంత్రిత పంటల సాగు విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినప్పటికీ ప్రభుత్వం సూచించిన పంటలను కాకుండా రైతులు ఇష్టారాజ్యంగా పంటలను సాగుచేస్తూ నష్టాలను చవిచూస్తున్నారు. గతేడాది పంటల సాగులో వచ్చిన నష్టాలను అధికమించి రైతులు వానాకాలం పంటల సాగుకు సన్నద్ధం అవుతున్నారు.

పత్తి, పెసర పంటలపై మక్కువ..

రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం సీజన్‌లో ఎట్టిపరిస్థితుల్లోనూ మొక్కజొన్న పంటను సాగు చేయవద్దని చెబుతుండటంతో రైతులు పత్తి, పెసర పంటల సాగు వైపు మొగ్గుచూపుతున్నారు. కంది పంటను వానాకాలంలో సాగుచేస్తే యాసంగి సీజన్‌లో మొక్కజొన్న పంట సాగుకు అనుకూలంగా ఉండదని మండల రైతులు కంది సాగుకు అంతగా మక్కువ చూపటం లేదు. మండలంలో పత్తి, పెసర పంటల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగానే విత్తనాలను అందుబాటులోకి తెచ్చేవిధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుని సాగు కష్టాలను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

విత్తనాలు, ఎరువులతో ఆందోళన..

కాంప్లెక్స్ ఎరువుల ధరలను ఎరువుల కంపెనీలు ప్రతి ఏడాది పెంచుతూ ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఏడాది ఎరువుల ధరలు ఏవిధంగా ఉంటాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏడాది పెరుగుతున్న ఎరువుల ధరలతో పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగి పంటల సాగు అంటేనే భయపడే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఉన్నటువంటి చింతకాని, నాగులవంచ సొసైటీల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలతో పాటుగా ఎరువులను కూడా అందుబాటులో ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఊసేలేని పంట రుణాలు..

రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోవటంతో వానాకాలం సీజన్‌కు సంబంధించి పంట రుణాల ఊసే లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సీజన్‌కు పంట రుణాలను తక్షణమే అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న తమకు సకాలంలో ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చర్యలు తీసుకుని ప్రభుత్వం తమకు అన్ని విధాలుగా అండగా ఉండాలని రైతులు కోరుతున్నారు.

ముందస్తు దుక్కులతో ప్రయోజనాలు..



ముందస్తుగా దుక్కులను దున్నుకోవటంతో భూమిలో ప్యూపా దశలో ఉన్నటువంటి పురుగులు చనిపోతాయి. దీనితో వానాకాలం పంటలకు ఆశించే కీటకాల ఉధృతిని తగ్గించుకోవచ్చును. వానాకాలం సీజన్‌లో సాగుచేసే పంటలకు అనుగుణంగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటాం. ఎరువులు, విత్తనాల విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

– పల్లెల నాగయ్య, మండల వ్యవసాయాధికారి, చింతకాని

విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలి..



అధికారులు వానాకాలం సీజన్‌లో సాగుచేసే పంటలకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలి. వరి, పెసర, మినుము వంటి విత్తనాలతో పాటుగా పత్తి విత్తనాలను కూడా సొసైటీల ద్వారా రైతులకు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. వానాకాలం సాగుకు పంట రుణాలను సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలి. వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి.

– ఎరుకలబోయిన శ్రీను, రైతు, మత్కేపల్లి

ఘనంగా సాగునీటి దినోత్సవం



మధిర: వైరా నదిలో పూలుచల్లుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, కొండబాల కోటేశ్వరరావు



కల్లూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య

మధిర: తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మధిరలో బుధవారం సాగునీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు వైరా నది వద్ద ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించి వైరా నదిలో పూలుచల్లి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జలవనరులశాఖ ఆధ్వర్యంలో..

కల్లూరు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కల్లూరు జలవనరులశాఖ ఆధ్వర్యంలో సాగునీటి దినోత్సవం నిర్వహించారు. బుధవారం జలవనరులశాఖ ఎస్ఈ ఆనందరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే సండ్ర పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దూరదృష్టి వల్లే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన చెరువులు కొన్ని శిథిలావస్థకు చేరుకోగా, మరికొన్ని ఆక్రమణలకు గురయ్యాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల ఆక్రమణలు తొలగించడం, చెరువులలో పూడిక తీత పనులు, చెరువు కట్టలను పటిష్ట పరచడం లాంటి అభివృద్ధి పనులు చేపట్టి చెరువులలో జలకళ తీసుకొచ్చారని, చెక్‌డ్యామ్‌లు నిర్మించి భూగర్భ జలాల శాతాన్ని పెంచారని పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 292 చెరువుల అభివృద్ధికి రూ.71.55 కోట్లతో చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 47,191 ఎకరాలలో సాగు జరుగుతుందన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో 3 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం రూ. 6.50 కోట్లతో నిర్మాణం చేపట్టారని, కొత్తగా మరో 11 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం కోసం రూ.34.50 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. కల్లూరులో నీటిపారుదలశాఖ పర్యవేక్షక ఇంజనీరు కార్యాలయం నిర్మాణం రూ.1.95 కోట్లతో ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జలవనరులశాఖ ఎస్ఈ ఆనందరావు, ఈఈ ఎం.లక్ష్మీనారాయణ, డీఈలు వెంకటేశ్వరరావు, రాజరత్నాకర్, వి.శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ రఘు, జిల్లా కమిటి సభ్యులు చంద్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రామారావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు లక్ష్మణరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇస్మాయిల్, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈలు సాయిరామ్, సీతారామ్ ప్రసాద్, పద్మరాజ్, ఆయూష, శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



ఏన్కూరు: మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యుడు రాందాస్‌నాయక్



ఎర్రుపాలెంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

కారేపల్లి/ఏన్కూరు/వైరారూరల్/ఎర్రుపాలెం/బోనకల్/ చింతకాని: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రప్రకాశ్, టీపీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్, పీసీసీ సభ్యులు మాలోతు రాందాస్, పైడిపల్లి కిషోర్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, అంబటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జరిగిన ఆయా మండలాల కార్యకర్తల సమావేశాల్లో వారు మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర ఈ నెల 25వ తేదీన ముగింపు సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ మహాసభకు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో నాయకులు సురేందర్ మనియార్, తాజుద్దీన్, ఓంప్రకాశ్‌బూబ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు టోనీవీరప్రతాప్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, తిలక్, రమేష్, స్వర్ణ నరేందర్, కిష్టప్రసాద్, శ్రీనివాసరావు, లచ్చిరాం నాయక్, శేఖర్ గౌడ్, అయోధ్య, సాయి నరేష్, మండల కన్వీనర్ శీలం వెంకటనర్సిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ రామకోటేశ్వరావు, కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, భద్రూనాయక్, శీలం శ్రీనివాసరెడ్డి, వెంకటనర్సయ్య, కృష్ణారావు,షేక్ ఇస్మాయిల్, లక్ష్మణరావు, వెంకటరెడ్డి, పిచ్చిరెడ్డి, బోస్, బాబురావు, జనార్ధన్, రాజేష్, అనీల్ కుమార్, వెంకటనారాయణ, రామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, బాబు రెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, వాసు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండెల నాగార్జున్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గోవిందరావు, రామారావు, కోటేశ్వరరావు, శేషు, వెంకటరత్నం, సుబ్బయ్య, నాగరాజు, గిరి పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి



పెనుబల్లి: తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేస్తున్న ప్రజాపంథా నాయకులు

వైరా/పెనుబల్లి/తల్లాడ: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వెంకన్న, ప్రజాపంథా జిల్లా నాయకుడు ఎస్.కె.లాల్ మియా అన్నారు. బుధవారం తెలంగాణా ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో వైరా, తల్లాడలో, పెనుబల్లి మండల కేంద్రంలో వీయంబంజర్ రింగ్ సెంటర్‌నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, ప్రజా ఆకాంక్షలు దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేసి గృహలక్ష్మీ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలనే ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షలు నెరవేరలేదని, తెలంగాణా రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగాలను కేసీఆర్ ప్రభుత్వం అపహాస్యం చేసిందన్నారు. లక్షల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకుండా, పదవీ విరమణ వయస్సు పెంచి, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమ బద్ధీకరణ, రైతుల రుణమాఫీ, పోడు భూముల పట్టాలు, డబుల్‌బెడ్ రూం ఇళ్లు వంటి హామీలను నీటి మాటలుగానే మిగిలాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ఖూనీ చేస్తుందన్నారు. ఈ నెల 12న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. అనంతరం ఎంపీడీఓ కావూరి మహాలక్ష్మికి, తహసీల్దార్లు రమాదేవి, వనజలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బీరెల్లి లాజర్, వసంత వెంకటి, వెంకటనరసయ్య, వల్లెబోయిన వెంకటేశ్వరరావు, కట్ల ప్రసాద్, యాట మాధవరావు, కొండా కాంతారావు, కోనేటి నాగేశ్వరరావు కన్నెపోగు నాగయ్య, కె.వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసరావు, నాగులమీరా, గురవయ్య, రావేలు, మరియమ్మ, అర్జున రావు, దుర్గయ్య, మహేష్, హనుమంతరావు, రాము తదితరులు తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ నిలిపివేయాలి

సత్తుపల్లిరూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణను నిలిపివేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బుధవారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ.. ముందుగా బదిలీలు, పదోన్నతలు నిర్వహించాలని కోరారు. ఆగస్టు 23 వరకు ఈ నమోదు కొనసాగుతుందని.. ఆ నాటికి ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారమే క్రమ బద్ధీకరణ జరపాలని కోరారు. సక్సెస్ పాఠశాలల్లో రెండు మాధ్యమాలకు బోధించాల్సి ఉన్నందున సంఖ్యతో నిమిత్తం లేకుండా ఉన్నత పాఠశాలలను క్రమబద్ధీకరణ నుంచి మినహాయించాలని కోరారు. సమావేశంలో సత్తుపల్లి మండల ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.నర్సయ్య, ఇ.శ్రీకాంత్, పవన్, సీనియర్ నాయకులు మధుసూదన్ రాజు, శ్యామకృష్ణ, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

'ఉపాధి' కూలీలకు మజ్జిగ పంపిణీ



కూలీలకు మజ్జిగ అందిస్తున్న దయానంద్

తల్లాడ: మండలంలోని పినపాకలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ కలుసుకొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు బిస్కట్లు, మజ్జిగ ప్యాకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెరిగిన నిత్యావస ధరలతో పాటు పలు సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రామక్రిష్ణ, శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ స్వరాజ్యం, ఎంపీటీసీ మాధవి, తల్లాడ మండల సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, వీరారెడ్డి, కృష్ణయ్య, చెన్నారావు, ప్రసాద్, జానీ, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

విజయ పరిరక్షణ సమితి కో కన్వీనర్‌గా శ్రీనివాస్

కొణిజర్ల: తెలంగాణ విజయ పరిరక్షణ సమితి రాష్ట్ర కో కన్వీనర్‌గా మండలంలోని సింగరాయపాలెంకు చెందిన ఇమ్మడి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బుధవారం కొణిజర్లలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కో కన్వీనర్‌గా నియమితుడైన శ్రీనివాస్ మాట్లాడారు. పాడి రైతులకు పాలు పిండే మిషన్లు, గడ్డి కటర్‌లు సబ్సిడీ పై అందజేయాలన్నారు.

మా స్థలాలు తిరిగి ఇవ్వాలి



ఆందోళన చేస్తున్న స్థానికులు

వైరా: మా స్థలాలను మాకు తిరిగి ఇవ్వాలని సోమవరం గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు. వైరా మున్సిపాలిటీలోని సోమవరం గ్రామంలోని సర్వే నంబర్ 1247/2లో గల అసైన్‌మెంట్ భూమిని గత 25 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించింది. దానిని తెలంగాణ ప్రభుత్వం ఆక్రమించుకొని రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల పేరుతో నిరుపేదలకు కేటాయిస్తుందని బుధవారం ఆ స్థలాన్ని చదును చేసేందుకు వచ్చిన రెవెన్యూ అధికారులను స్థానికులు అడ్డుకొని రోడ్డుపై బైఠాయించారు. ఏళ్ల తరబడి అసైన్‌మెంట్ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న మమ్మల్ని ఖాళీ చేయిస్తే మేము వీధులపాలు కావాల్సి వస్తుందన్నారు. మా స్థలాలు మాకు తిరిగి ఇవ్వాలన్నారు. దీంతో రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ.. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం.. దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల్లో మీ పేర్లు కూడా ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల పట్టాలను కేటాయిస్తామని తెలపడంతో వారు ఆందోళన విరమించారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

మధిర: మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కరరావు డిమాండ్ చేశారు. బుధవారం మధిరలో సీఐటీయూ ఆధ్వర్యాన కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ఎంపీని పదవి నుంచి తొలగించి చర్యలు తీసుకొని రెజ్లర్లకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం నర్సింహారావు, నాయకులు మురళి, మధు, శ్రీనివాసరావు, హమాలీ వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

తల్లాడ: మండలంలోని రంగంబంజర, కుర్నవల్లి గ్రామాల్లో బుధవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రంగంబంజరలో 30 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని మట్టా బుచ్చయ్య ఆధ్వర్యాన ప్రతిష్ఠించగా.. కుర్నవల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో దాతల సహకారంతో అభయాంజనేయ స్వామి రాతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకుడు దయానంద్ పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి గ్రామోత్సవం

ముదిగొండ: మండలంలోని వనంవారికిష్టాపురంలో బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యాన అమ్మవారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీపోతురాజు, విమాన శిఖర సహిత శ్రీపెద్దమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా గ్రామంలో మహిళలు జలబిందెలతో ఊర చెరువులో అమ్మవారికి జలాదివాసం చేశారు. అనంతరం మేళతాళాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు.

ఆలయంలో ఏకనామ సంకీర్తనలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీకోదండ రామాలయ 50వ వార్షికోత్సవం సందర్భంగా భక్త బృందం ఆధ్వర్యాన ఏకనామ సంకీర్తనలతో పాటు స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అనుమోలు సురేష్, కోరుకొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాగర్జన సభను జయప్రదం చేయండి



బోనకల్: మాట్లాడుతున్న హేమంతరావు

బోనకల్/కొణిజర్ల: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11న కొత్తగూడెంలో నిర్వహించే ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు బాగం హేమంతరావు, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్‌లు పిలుపునిచ్చారు. బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట గ్రామాల్లో, కొణిజర్ల మండలలోని మల్లుపల్లి, రామనరసయ్యనగర్, అన్నవరం, తుమ్మలపల్లి, తనికెళ్ల, అమ్మపాలెం, చిన్నగోపతి, పెద్దగోపతి గ్రామాల్లో సీపీఐ గ్రామ శాఖల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రత్యక్ష పోరాటం చేయడానికి ప్రజా గర్జన సభలో పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి, తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి ఆనందరావు, జిల్లా కమిటీ సభ్యుడు రోషన్‌కుమార్, నరసింహారావు, కృష్ణ, పూర్ణచందర్‌రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో అన్నప్రాశన వేడుకలు



వైరారూరల్: చిన్నారులకు అన్నప్రాశన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

వైరారూరల్/కల్లూరురూరల్/ఎర్రుపాలెం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం వైరాలోని కొండకొడిమ, కల్లూరులోని చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని జీడీబీపల్లి, ఎర్రుపాలెం మండలంలోని మాముసూరు, బనిగండ్లపాడు, భీమవరం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు సమూహిక అక్షరాభ్యాస, అన్నప్రాశన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్.బీజాన్‌బీ, ఏసీడీపీఓ రత్తమ్మ, సర్పంచ్‌లు మోహన్‌రావు, జయలక్ష్మిలు అంగన్‌వాడీల్లో లబ్ధిదారులకు కల్పిస్తున్న వివిధ సేవలను వివరించారు. ఈ కార్యక్రమాలల్లో సర్పంచ్ దొంతెబోయిన శ్రీను, టీచర్ సీహెచ్ సునీత, సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, పుష్ప, రాధా, కృష్ణవేణి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎన్. శేషయ్య - 99121 99148
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957
ఎన్. జయరాజు - 96528 68642